**స్త్రీతో ఏ అనుభవం అయినా చూసేవారికి అనుభవించే వారికంటె హెచ్చు తమకాన్ని కలిగిస్తుంది. ఉల్లిపాయ పొరలు విప్పితే మిగిలేది?**

కారు స్లోగా వచ్చి ఆగింది.


ఊటీలో అడుగుపెట్టారు మధు, సునీతి

మధు కారు దిగి డోర్ పట్టుకు నిలబడ్డాడు.

సునీతి కారు దిగింది.

# ఆమెతో పది రోజులు

## మాకినేని సుధేష్ణ



చీకటిని పారద్రోలి వెలుగును నింపుకుంటోంది ప్రాతః సమయం. ఊటీ కళా హృదయానికి యెంతో సుందర దృశ్యం.

పక్షుల కిలకిలారావాలు శ్రావ్యానందకరంగా వున్నాయి. పసిమి పచ్చతో మిడిసిపడే చెట్లు గాలితో సరాగాలాడుతూ ఊయలలూగుతున్నయి. కనులారా విందుచేసే పూబాలలను ఆఘ్రాణించుతున్నయి తుమ్మెదలు. ఆకాశానికి మేమే రారాజులమంటూ తల లూచుతున్నయి యూకలిప్టస్ వృక్షాలు.

ఈ సుందర దృశ్యాలు మధు, సునీతి హృదయాలలో తీయటి గిలిగింతలు రేపినయి.

"మధూ నేను చాలా అదృష్టవంతురాలిని. యింత అందమైన ప్రదేశం చూడగల్గుతున్నందుకు."

"మీరు నా భర్తగా లభించడం నా మొదటి అదృష్టం."

మధు ఆమెను పొదివి పట్టుకుని మెల్లగా నడిపించసాగాడు తన్మయత్వంతో.

రూమ్ నంబర్ థర్టీసిక్స్.

బాయ్ వచ్చి రూమ్ తాళం తీసి తాళం చెవి మధుకిచ్చి వెళ్ళిపోయాడు.

సునీతి ప్రయాణ బడలికతో అలిసిపోయి పాల నురగలాంటి డన్‌లప్‌మీద మేను వాల్చింది.

మధు డోర్ లోపల లాక్ చేసి బాత్రూంలోనికి వెళ్ళాడు. టబ్ గోరువెచ్చటి నీటితో నిండి వుంది. హాయిగా స్నానం చేసి ఫ్రెష్‌గా రూమ్ లోనికి వచ్చాడు.

సునీతి అందమైన కనులను అల్లారుముద్దుగా ముద్దిడి ఆమెకు మెలకువ తెప్పించాడు మధు.

మేని విరుపుతో సిగ్గుపడుతూ లేచింది సునీతి.

"సునీ హాయిగా స్నానం చేసిరా- కాఫీ త్రాగుదాం."

సునీ గోరు వెచ్చటి నీటితో స్నానం చేసి టర్కీ-టవల్ చుట్టుకొని రూమ్‌లో కొచ్చింది.

సునీతి కురులు అల్లల్లాడుతున్నాయి నీటి బిందువులతో. తెల్లటి ఆమె ఫాలభాగం ముంగురులతో వింత సోయగాలు వెదజల్లుతోంది. చెవులకున్న ఎర్రజూకాలు మెరుస్తూ ఊయల లూగుతున్నయి. తెల్లటి ఆమె పాదాలకు పోటీపడుతూ వెండిపట్టీలు

ఘల్ ఘల్‌న చిరు శబ్దాన్నిస్తున్నయి. సుకుమారియైన ఆమె చేతివ్రేళ్ళ బంగారు తీగల్ని గుర్తు తెస్తున్నయి.

ఆలవోకగా నవ్వుతూ ముగ్ధలా చూచింది మధుని. "కళ్లు మూసుకోండి నేను మీకొక కానుక యిస్తాను." ఆమె అందాన్ని చూచి పరవశించిపోతున్న కళాహృదయుడు మధు బుద్ధిమంతుడిలా కళ్ళు మూసుకున్నాడు.

అతని గుండెలో ఆమె కాలి గజ్జెల చిరు సవ్వడి దగ్గరగా వినిపించింది. అతని ఫాలభాగాన్ని స్పృశించిన చప్పుడు. ఉద్రిక్తుడయిన మధు ఆమె కౌగిలిలోని వెచ్చదనం, తీయదనం మనసారా అనుభవించాడు.

బజర్ నొక్కి బాయ్‌చేత కాఫీ తెప్పించుకు త్రాగారిద్దరూ.

"సునీ అలా ఒన్నవర్ షైర్ వెళదాం" అని బయలుదేరారు యిద్దరూ.

"మనకు సమీపంలోని ఊటీ గార్డెన్‌కి వెళదాం సునీ."

మధు. సునీతి కారులో బయలుదేరారు. పరిసరాలను గమనిస్తూ ఒకరినొకరు చిరునవ్వులు రువ్వుకుంటున్నారు. చిన్ని చిన్ని కొండలు చుట్టుకుంటు సుందరమైన ప్రకృతి మధ్య ఊటీ గార్డెన్‌లోనికి వచ్చి ఆగింది కారు. కారు దిగి నున్నటి సిమెంటు రోడ్డున నడక సాగించారు.

ఊటీ చూడ్డానికి లోయలాగుంటుంది. కొండ చరియలమీద టీ తోటలు అందంగా అలంకరించినట్టు ఉన్నయి.

సిమెంటు రోడ్డు కిరువైపులా రకరకాల అందమైన పూలగుత్తులు మనసులను ఉల్లాస పరుస్తున్నయి. గుబురులుగా వున్న పొట్టి చెట్లు గుమ్మటాల్లా వున్నయి. ఒక ప్రక్క కుంకుమ వొలకబోసినట్లు విరబూసి వున్నయి తీగల నిండుగా బోగన్ విలియాలు. పచ్చగడ్డిపై మంచు బిందువులు విస్తృతంగా పరుచుకొన్నయి.

కాస్ మాస్, జినియా జంటలకు స్వాగతం పలుకుతున్నయి. స్వచ్ఛంగా వున్నమల్లెలు మత్తుగా చూస్తున్నయి. పారిజాతాలు సువాసనలు గుబాళిస్తున్నయి.

సునీతి కట్టుకున్న రాబిన్ బ్లూ శారీ, అదే రంగు బ్లౌజు లేలేత ఎండలో మెరుస్తూ ఆమె అందాన్ని రెట్టింపు చేస్తున్నయి.

చిరునవ్వు తాకిన ఆమె పెదాల్లో విచ్చుకుంటున్న పూ రేకుల సుతారపు సొగసు.

ఆ ప్రకృతి సీమలో యిన్ని అందాల మధ్య అందమంటె నేనేలాగ మెరసిపోతున్న సునీతిని చూస్తుంటె మధు మనసు, వయసు ఆగలేదు.

"సునీ అలా చెట్ల దాటుకు వెళ్ళి [illegible]ప్పుందామా" అన్నాడు.

"అమ్మో! సినిమాలోలాగ చెట్లు, ఆకులు కదులుతాయి."

"[illegible]నీ ఘమఘమ వాసనలు వెదజల్లే పూలమొక్కల దాటుకు వెళదామా" అన్నాడు.

"అమ్మ బాబోయ్! యింకేమైనా ఉందా సీతాకోక చిలుక వచ్చి వాలుతుంది. వద్దు" అని బుంగమూతి పెట్టింది.



అంబడిపూడి

సెక్స్ విజ్ఞాన ప్రచురణలు

1. గర్భమూ-గర్భ నిరోధం (40 చిత్రాలతో) 2 గుప్తజ్ఞానం (6000 మంది దంపతుల సమస్యలకు పరిష్కారం) 3 స్త్రీ కోరేదేమిటి? 4. అరచేతిలో వైకుంఠం (అందరిని ఒప్పించడం. మెప్పించడం ఎలా?) 5. కోర్కెలు తీరడానికి 100 మంత్రాలు. 6. భయమెందుకు? (యవ్వన దురభ్యాస బాధితులు) 7. స్వామి అయ్యప్ప. 8. దయ్యాలు చేసే గమ్మత్తులు 9. సరస శృంగారాలు (ముద్దు-ముచ్చటలు) రు. 25/- మనియార్డరు పంపిన వారికి పంపబడును. వి. పి. పద్ధతిలేదు. ముందుగా డబ్బు పంపాలి.

జలజ ప్రచురణలు, విజయవాడ-3.

వార్తలకు, వ్యాఖ్యలకు

"ఆంధ్ర జ్యోతి"

దిన పత్రికనే చదవండి.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వానిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Jeevan kalyan (B.B-8)
P·O. KATRI SARAI (GAYA)

డా. పి. వి. కె. రావ్, B.A. సెక్స్ స్పెషలిస్టు



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడాచికిత్సగలదు.

రావూస్ క్లినిక్,

ట.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700 & 1010

మధు అటు యిటు చూసి ఎవరూ లేరని నిర్ధారించుకుని సునీ బుంగమూతిని చెదరగొట్టేశాడు చిలిపి చూపులతో.

గార్డెన్ లో కొండమీద వున్న దొడబెట్ట పీక్ శిఖరం చేరారు యిరువురూ. ఊటీ సౌందర్యాన్ని వీక్షిస్తూ తీయటి మర్చిపోలేని అనుభూతి చెందారు.

కొండల మీదవున్న బంగళాలు చిన్న చిన్నవిగా కనిపించడం నున్నటి సిమెంటు రోడ్డుపై పరిగెడుతున్న కారులు, మనుషులు తమాషాగా కనిపించడం, రంగు రంగుల కలయికల మేళవింపులతో విరాజిల్లుతున్న ప్రకృతి వనకన్య. పూర్తిగా విడని మంచు పొరలు, కొండమీది సెలయేటి గలగలలు.

ఓహ్, ఏమి ఈ రమణీయత.

ఈ ప్రకృతి అందాలని చూడని జన్మ యెందుకు అన్పించేంత మధురంగా ఉంది చుట్టు పరిసరాల ప్రభావం.

* * *

మధు, సునీతి ఊటీ వచ్చి మూడు రోజులయింది. మూడు రోజులు మూడు క్షణాల్లా గడచినయి.

అది రాత్రి తొమ్మిది గంటల సమయం.

అపుడే భోజనం పూర్తిచేసి లాన్ లో కొచ్చి కూర్చున్నారిద్దరూ.

శారద రాత్రులు నిర్మల వినీలాకాశం. సన్నగా అలవోకగా నవ్వుతున్న చందమామ.

వెన్నెలకన్న చల్లగా, మల్లెలకన్న తెల్లగా, జాబిల్లికన్న నిండుగా నల్లంచు తెల్లని జరీచీర, గులాబీరంగు బ్లౌజు వాలు జడలో నిండుగా మల్లె మొగ్గలు ఆమె మోము నిండుగా సిగ్గుదొంతరలు.

సునీతి అలంకరణలో ఆమె నిలుచున్న భంగిమలో ఎన్నో అందాలను వెదజల్లుతూ దేవకన్యలా మెరసిపోతోంది.

సునీతిని చూస్తుంటె మధులోని అల్లరి వయసు హంగామా చేస్తోంది.

"సునీ.... నీ బుగ్గలు చిదిమి...."

"సారీ మధు, ప్రస్తుతం యీ లాన్ లోనే నా బుగ్గలు చిదమకండి. అటు చూడండి ఎదురింటి లాన్ లో ఎవరో అతను మననే చూస్తున్నాడు"

మధు అటు చూశాడు.

సన్నగా, పొడవుగా వున్నాడు. చామన ఛాయ రంగు నొక్కుల జుత్తు. ట్యూబ్ లైట్ కాంతిలో చాలా హుందాగా కనిపిస్తున్నాడు. చేతిలో ఏదో బుక్ వుంది. కాని కళ్ళు మాత్రం అటుయిటు పరికిస్తున్నాయి.

ఆ వెన్నెల రాత్రి మధు, సునీతి జీవితంలో అందమైన అనుభవంగా మారింది.

* * *

మరుసటి రోజు ఎనిమిదయినా సునీతి బద్ధకంగా పడుకునే వుంది.

మధు లేచి స్నానంచేసి లైట్ గా టాయ్ లెట్ అయి లాన్ లో కూర్చొని ఆ నాటి న్యూస్ చదువుతున్నాడు.

ఇంతలో—

"మే ఐ కమిన్ సర్?"సన్నటి గొంతు" మధుకి వినిపించింది.

మధు తలత్రిప్పి చూశాడు

"మై నేమ్ ఈజ్ ప్రకాష్. ఎమ్. టెక్." సెల్ఫ్ యింట్రడక్షన్.

తరువాత.

"గ్లాడ్ టు మీట్ యు."

"మై నేమ్ ఈజ్ మధు"

"కూర్చోండి" ఎదుర సోఫా చూపించాడు మధు.

"థ్యాంక్స్. ఈ రోజు న్యూస్ చదివాను. బోర్ గా అనిపించి యిలా వచ్చాను మీ కంపెనీకోసం."

"మీరు ఊటీకి ఒంటరిగా వచ్చారా?" మధు ప్రశ్న.

"యస్. నాకింకా మారేజ్ కాలేదు. నాకు నచ్చినమ్మాయి ఇంకా దొరకలేదు."

ఇచ్చటి వాతావరణం చాలా అహ్లాదంగా వుంది, సౌందర్యానికి నిలయం ఊటీప్రదేశం. యిచ్చటి అనుభవాలు, అనుభూతులు మరపురానివి. మరువలేనివి. "ఐ లైక్ ఊటీ" మధు ఆ ఉషోదయాన నీరెండను తిలకిస్తూ మధురంగా చెప్పుకుపోతున్నాడు.

ప్రకాష్ తన భావాలను పైకి చెప్పలేకపోయినా మంచి రసహృదయం వుంది. దేనిలోనైనా అందాన్ని చూసి పులకించిపోతాడు. ప్రతి చిన్ని అనుభవం అతనిలో స్పందనను కలుగజేస్తుంది. అనుభూతికి లోనవుతాడు. అతనిలో చెప్పలేని భావ పరంపరలు. అతను చాలా సెంటిమెంటల్ గా ఉంటాడు. ఎంత నాజూకుగా కనిపిస్తాడో అంత సున్నిత హృదయుడు. పురుషులలో యింత సున్నిత హృదయులు చాలా అరుదుగా కన్పిస్తుంటారు

ప్రకాష్ని. అతని మెంటాలిటీని అర్థం చేసుకున్నవారికి అతనొక ప్రేమ స్వరూపుడు. అర్థం చేసుకోనివారికి అతనొక సెంటిమెంటల్ ఫూల్. అది ప్రకాష్ దురదృష్టం కాదు. అర్థం చేసుకోలేనివారి దౌర్భాగ్యం.

"ఒన్ మినిట్" అంటూ లోనికి వెళ్ళాడు మధు

లాన్ లో తీగలకు అల్లుకొని వున్న

సంపెంగల పరిమళం ఎవర్ లాపింగ్ సుగంధాన్ని జమిలిగా ఆస్వాదిస్తున్నాడు ప్రకాష్.

సునీతికి మేలుకొలుపుపాడి "మనకొక ఫ్రెండ్ దొరికాడు. నీవు ఫ్రెష్‌గా స్నానం చేసి మా యిద్దరికి కాఫీయివ్వా" అనిపురమాయించి లాన్‌లోకొచ్చాడు మధు.

నేటి రాజకీయాల దగ్గరనుంచి స్ట్రయిక్‌లు, గందరగోళ పరిస్థితులు రాబోవు ఎలక్షన్లవరకు వచ్చినవి కబుర్లు ప్రకాష్, మధుల మధ్య.

ఈనాటి స్ట్రయిక్‌లు ఎన్నో అనర్థాలకు దారితీస్తున్నయి. ముక్కు పచ్చలారని స్టూడెంట్స్ స్ట్రయిక్‌లను లేవదీసి గుంపులు, గుంపులుగా నినాదాలు చేస్తు కాలేజీలు, స్కూళ్ళు యెగ్గొటి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు.

వారిలో నినాదాలకు అర్థంయెంత మందికి తెల్సు?

హైస్కూళ్ళ విద్యార్థులు కొనులు యెగ్గొటి గుంపులు, గుంపులుగా రోడ్ల వెంట నినాదాలు చేస్తు తిరగడం మామూలయిపోయింది. వారిలో యెంతమందికి తెల్సు తామెందుకు యిలా తిరుగుతున్నామని?

నల్గురిని చూచి యింకో నల్గురు వారిని చూచి యింకొంతమంది ఈ విధంగా పురికేరకంతో మంచి — చెడు తెలియని పసి వయసులో వున్న యెంతో మంది పిల్లలు ఈ స్ట్రైయిక్‌లకు బలియైపోతున్నారు.

తల్లుల కడుపుల్లో చిచ్చు పెడుతున్నారు. వీరి స్ట్రయిక్‌లవల్ల, గోబాక్‌ల వల్ల జరిగేదేమీ లేదు. ఏతల్లి కడుపులోనో చిచ్చు తప్ప. ఏ మంగళసూత్రమో తెగడంతప్ప, జరుగుతున్నది ఏమీలేదు. ఈనాటి ప్రభుత్వం యిలా వుంది. ఎంతో ఆవేదనతో తన మనసుని బయలుపరిచాడు ప్రకాష్.

ఇంతలో సునీతి బిస్కెట్స్ ప్లేటులో వర్ది కాఫీ ట్రేతో వచ్చింది.

మధు ప్రకాష్‌ని ఆమెకు పరిచయం చేశాడు.

ప్రకాష్ వినయంగా లేచి "గ్లాడ్ టు మీట్‌యు" అన్నాడు ఆమె నుద్దేశించి.

ఆమె చిరునవ్వుతో థ్యాంక్స్ చెప్పింది.

సునీతి మధు ప్రక్కన సోఫాలో కూచుంది.

ముగ్గురూ బిస్కెట్స్ తింటున్నారు.

సునీతి పసుపుపచ్చని షిఫాన్ జార్జెట్ చీర, పసుపుపచ్చ టెరీకాట్ బ్లవుజు వేసుకుంది. నిగారింపుగాఉన్న ఆమె కురులలో వక్కున నవ్వుతున్నయి పచ్చచేమంతులు

# మడి దీపం

గుడి దీపానికి— భక్తి వెలుగు!
మడి దీపానికి— శక్తి వెలుగు!

గుడి దీపంలో తైలం నిర్వీర్యం
మడి దీపంలో తైలం ఉత్సాహం

ముక్తి సాధనలో వున్నది స్వార్థం
విముక్తి సమరంలో వున్నది త్యాగం

గుడిలోని వెలుగుకు
రాతిగోడలే సమాధి!
మడిలోని వెలుగుకు
ఆకలి చీకటే విరోధి!

— నూతలపాటి గంగాధరం

ఆమె మేనివన్నెకు పోటీపడుతున్నయి పసుపుపచ్చ గాజులు ఆమెహీల్స్ అధునాతనంగా ఉన్నయి సచ్ఛగనంతో. ఆమె విచ్చుకున్న చేమంతిలా తాజాగా ఉంది చూడ్డానికి.

ఆమె సౌందర్యానికి ముగ్ధుడయాడు ప్రకాష్. ఆమె అవయవ పొందిక, లావణ్యం సౌందర్యానికి దేవతలాగుంది అనుకొన్నాడు ప్రకాష్.

మధు యెంతో అదృష్టవంతుడు.

సునీతిలాంటి భార్య దొరకడం పూర్వజన్మ సుకృతం. తనకీ అలాంటి భార్య దొరికితే-ప్రకాష్ ఆలోచనలు ఈ విధంగా సాగుతున్నయి.

ప్రకాష్ లేస్తూ వారిద్దరిని ఈవెనింగ్ యెంటర్‌టైన్ చేయాలని అనిపించి తన అతిథులుగా ఆహ్వానించాడు

మధు సరేనని థ్యాంక్స్ చెప్పాడు.

* * *

సాయంత్రం ఐదింటికి బయలుదేరారు ముగ్గురూ. థియేటర్ మనకి చాలా దగ్గర అయినా కారులో వెళదాం అన్నాడు ప్రకాష్.

"సారీ ప్రకాష్. సరదాగా నడిచే వెళ్దాం" అన్నది సునీతి.

నున్నటి సిమెంటురోడ్డు పాములా మెలికలు తిరిగి వుంది. అందమైన కారులు దూసుకుపోతున్నయి. ముచ్చటైన జంటలు కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు. వాతావరణం మనోహరంగా వుంది!

రంగు రంగుల అర్ధ సర్కిల్ డిజైన్లున్న చీర, అదే బ్లవుజులో నిటారుగా నడుస్తోంది ఇంద్రధనుస్సులా సునీతి.

ఆమెని చూస్తుంటె ప్రకాష్ హృదయం స్పందిస్తోంది ప్రేమగా, ఆరాధనగా ఆమె అందాన్ని వీక్షిస్తున్నాడు.

* *

అది మధ్యాహ్నం పన్నెండు గంటల సమయం మధు, సునీతి సరదాగ పేకాడుతున్నారు.

ఇంతలో ప్రకాష్ బజర్ నొక్కి నవ్వుతూ లోపలకి ప్రవేశించాడు.

"కిమాన్ ప్రకాష్ పేకాడతారా?" యిద్దరూ ఒకేసారి ప్రశ్నించారు.

"ఏదో కొద్దిగా ఆడగలను" అని వేడిగా కూర్చున్నాడు.

సునీతి ముగురికీ పేక పంచింది.

త్రీ రౌండ్స్ ప్రకాష్ గెలిచాడు.

సునీతి మెచ్చుకున్నట్టు చూసింది ప్రకాష్‌ని.

ఆమె చూపులకి ప్రకాష్‌కి చాలా ఆనందం కల్గింది

"మీరిక్కడే భోంచేయాలి మాతోకల్సి" రిక్వెస్ట్ చేసింది సునీతి. ప్రకాష్‌కి వారి అన్యోన్యత యింకా యింకా చూడాలనిపిస్తుంది. ఆమెతో కల్సి భోంచేయాలనిపించింది.

మధు అల్లరిచూపులు, ఆమె ముసిముసినవ్వులు వారిని గమనిస్తున్నానేమో అని తననిచూసే దొంగచూపులు చాలా గమ్మత్తుగా ఆ రోజు భోజనం ముగిసింది. మధు సంధ్యా సమయాన ప్రకాష్‌తో అన్నాడు "ఎల్లుండి మేము వెళ్ళిపోతున్నా"మని.

ప్రకాష్‌కి చాలా నిరుత్సాహ మనిపించింది, సునీతి యిక కనిపించదుగదా అని.

"ప్లీజ్-మైడియర్ ఫ్రెండ్‌మీ దేవూరు" అడిగాడు ప్రకాష్

"హైదరాబాదు" మధు నవ్వుతూ అన్నాడు.

"ఓ! అయితే మనది ఒకే ఊరన్నమాట నాది సికిందరాబాదు."

"నేను ఫోర్‌డేస్ తరువాత సికిందరాబాదు వస్తాను. మీ అడ్రస్ యివ్వండి" ప్రకాష్ కుతూహలంగా అడిగాడు.

"తప్పకుండా. నా అడ్రస్ కార్డు రేపిస్తాను" అన్నాడు

* * *

ఆ రోజు ఉదయమే మధు ఏదో పనుండి బయటికి వెళ్ళాడు.

లోపల సునీతి స్నానం చేస్తోంది. డోర్ దగ్గిరగా వేసుంది. "హలో! మధు" అంటూ డోర్ నెట్టుకొని లోపలికొచ్చాడు ప్రకాష్. సునీతి చిన్నగా పాట పాడుతూ బాత్‌రూమ్ నుంచి గదిలోకొచ్చింది. ఆమె తలారా స్నానంచేసి ఉంది. తెల్లటి టర్కీ

# ఆనందమార్గం

ఇద్దరు కళాప్రియులు కలుసుకొన్నారు అందులో ఒకతను-"నామటుకు నేను సంగీత మంటే చెవి కోసుకొంటాను. ఆర్ట్ అంటే కళ్ళు పొడుచుకోవాలనిపిస్తుంది. అదేమిటిమీరు ఒక్క మాట కూడా మాట్లాడరేమిటి?"



అందుకు రెండవ అతను ప్రక్కనున్న నోట్ బుక్ అందుకొని అందులో ఇలా రాశాడు.

"నాకు సాహితీ చర్చఅంటే చాలా మక్కువ అందుగ్గాను నాలుక కోసుకొని చాలా కాల మైంది

—కలికి సుధాకర్ రెడ్డి

★

## ఈ తరం కథ

చిరంజీవి, మార్కండేయులిని వాళ్ళ బాస్ లింగంగారు విందుకుఆహ్వానించారు. భోజన సమయంలో సంభాషణ అటూఇటూ దొర్లి ఆ యిద్దరు యువక మిత్రులిన్ని సిండా నీటిలో ముంచింది.

"ఉమర్ ఖయ్యాం అంటే నీకు ఎటు వంటి అభిప్రాయం వుంది" అని లింగం బాస్‌గారు చిరంజీవిని భోజన మధ్యంలో యధాలాపంగా అడిగారు వారి సాహిత్యాభి రుచినిగూర్చి తెలుసుకుందా"మని

"నాకు చాల యిష్టం" అని చిరంజీవి వూరుకోకుండా "మాక్డోవిల్ బ్రాందీ అంటే ఇంకా బోల్డు యిష్టపడతాను సార్" అన్నాడు.

ఆ విషయం అంతటితో ఆగిపోయింది.

భోజనానంతరం తిరిగి వస్తూండగా మార్కండేయులు చిరంజీవిని కోప్పడేశాడు. "నీకు తెలీకపోతే నాకు తెలీదు సార్ అని చెప్పక పోయావా? తప్పు మాట్లాడి పీకలమీదికి తెచ్చుకున్నావ్. ఉమర్ ఖయ్యాం అంటే అది ఓ రకం ఆవకాయ."

★

రాంచందు : అన్నిసార్లు లడ్డూ తెచ్చుకు తింటున్నావ్-పెళ్ళివారు ఏమన్నా అనుకోరూ?

గీత : ఏమీ అనుకోరులెండి మీ పేరు చెప్పి మీ కోసమని తెచ్చా.

టవల్ గుండెలదాకా చుట్టుకొని ఉంది. ఆమె కురులనుంచి నీటి బిందువులు ముత్యాల్లా క్రింద పడుతున్నాయి. ఆమె శరీరంనుంచి లిరిల్, షాంపూ సువాసనలు గదిలో వ్యాపించినయి. టేప్ రికార్డర్ నుంచి పాశ్చాత్య సంగీతం మృదు మధురంగా వినిపిస్తోంది. తెల్లటి ఆమె కళ్ళు తనని (ప్రకాష్‌ని) మత్తుగా చూస్తున్నట్టని పించింది.

ఆమె అనుకోకుండా ప్రకాష్‌ని అక్కడ చూచినందుకు ఆశ్చర్యపడింది.

ఆమెను ఆ స్థితిలో చూస్తున్నకొలది ప్రకాష్ తనని తాను నిగ్రహించుకోలేక పోయాడు. పాశ్చాత్య సంగీతం అతనికి మరింత దోహదమయింది. అతను ఆమెనే ఆరాధనగా చూస్తూ దగ్గరకొచ్చి రెండు చేతులతో ఆమెని పొదివి పట్టుకొని హృదయానికి హత్తుకోబోయాడు.

రెండు క్షణాల్లో జరిగిన ఈ హఠాత్సంఘటనకి సునీతి తేరుకొని "సారీ ప్రకాష్."

"మీరేం చేస్తున్నారు? నేను మధు భార్యని. మీకు ఏమీ కాను మంచి స్నేహితురాలిని మాత్రమే— దూరంగా వుండండి" మెత్తగా చివాట్లు వేసింది సునీతి.

ఈ మాటలు అదే సమయానికి వాకిలి వద్దకు వచ్చిన మధు విన్నాడు అతని పెదవులపై తృప్తి కలిగిన చిరునవ్వు ఉదయించింది.

మధు లోపలికొస్తున్నాడు. ప్రకాష్ బయటికి వస్తూ ఎదురయాడు. మధును చూడగానే ప్రకాష్ గిల్టీగా ఫీలయ్యాడు.

అదేమీ గమనించనట్టు "హలో ప్రకాష్ రండి. వెళుతున్నారేం" -లోపలి కాహ్వానించాడు.

వారిద్దరికి సునీతి నురగలు కక్కే కాఫీ యిచ్చింది.

"ప్రకాష్‌గారు-రేపే మా ప్రయాణం ఈరోజు మన ముగురం బోటు షికారుకి వెళ్ళాలి" అన్నాడు మధు.

"సారీ! మీరు వెళ్ళండి. నాకు తల నొప్పిగా ఉంది" అని తప్పించుకోబోయాడు ప్రకాష్.

సునీతి గలగల నవ్వుతూ "ప్రకాష్ గారు మీరు తప్పకుండా రావాలి. యిపుడే టెన్ మినిట్స్‌లో బయలుదేరుదాం" అని ఆర్డరు జారీ చేసింది.

ప్రకాష్ బెరుగ్గా చూశాడు సునీతిని.

నీరు అలలుగా గలగల పారుతోంది.

సునీతి, మధు బోటులో ఒక ప్రక్కగా కూర్చున్నారు. వారి ఎదరగా ప్రకాష్ కూర్చున్నాడు అతని మోము చిన్నబోయి నట్టనిపించింది సునీతికి.

ప్రఖ్యాత నవలా రచయిత్రి
రంగనాయకమ్మ
పెద్ద కథ
'బూడిదలో పన్నీరు'
త్వరలో ప్రారంభం!

సునీతి, పాలనురగులాంటి తెల్లని షిఫాన్ జార్జెట్ చీర, తెల్ల జాకెట్‌లో మల్లెపూవులా వుంది. లూజ్‌గా వదలిన జడలో తెల్లగులాబీ తొంగి చూస్తోంది. ఆమె ట్రిం చేయించుకున్న కనుబొమలు బోర్లించిన నెలవంకల్లా ఉన్నాయనిపించింది ప్రకాష్‌కి. చెంపలమీద "చీక్ రెడ్" వెచ్చగా పులిమింది. మధు అదృష్టానికి మొదటిసారిగా అసూయపడ్డాడు ప్రకాష్.

* * *

ప్రకాష్‌దగ్గర వీడ్కోలు తీసుకొని బయలుదేరారు మధు, సునీతి.

సునీతి మేని వన్నెకు మ్యాచ్ అయిన వండు మొగలిరేకు రంగు డ్రెస్‌లో, వెన్నెల దాల్చిన రూపంలా.

ట్రైన్‌లో,

ఫస్ట్ క్లాస్ కూ. పే. కంపార్ట్‌మెంట్.

మధు డోర్ లోపల లాక్ చేసేశాడు.

మృదువుగా, మతారంగా సునీతి ఎడమ చేయి పట్టుకొని బెర్త్ దగ్గరికి నడిపించాడు.

ట్రైన్ వేగం పుంజుకుంది. వెన్నెల వెలుగులో జారిపోయే చెట్లు, పొదలు, పంట పొలాలు చూడ్డానికి మనోహరంగా వున్నయి.

మధు సునీతినేతమకంగా చూస్తున్నాడు. మధు కళ్ళముందు కోణార్క శిల్ప సౌందర్యం, ఊహల వత్తిడి, వలపుల వేడి, సునీతి పెదవులు సాయంకాలపు చల్లదనానికి ఐస్క్రీమ్ ముక్కల్లా కన్పించుతూంటె కసిగా కొరుక్కు తినాలని ఆశ కల్గింది మధుకి.

ట్రైన్ వేగపు వింత సందడి, ఏ. సి. చల్లదనం మధు శరీరంలోని వలపు వేడిని కౌగిలించాలని చూస్తోంది సమయం.

"సునీ.... మన ఊటీ ప్రయాణంలో పదవ రాత్రి యిది. లాస్ట్ ది కూడా. ఈ రాత్రితో మన జీవితాన్ని పండించుకోవాలని నా కోరిక. నిన్ను నీ అందాన్ని యింక యింకా అనుభవించాలి" గుసగుసగా చెప్పాడు మధు చెంతకు చేరి.

"మధూ" ఆర్తిగా పిలుస్తూ తన ఒడి లోకి తీసుకుంది సునీతి

*

ప్రకాష్‌కి వాళ్ళు వెళ్ళిన తరువాత ఒక్క క్షణం కూడా వుండాలనిపించలేదు

మరునాటి రోజే ప్రయాణం అయి వచ్చే శాడు సికిందరాబాద్. అతనికి సునీతిని చూడాలనిపించింది. అపుడు గుర్తొచ్చింది అడ్రస్ తీసుకోలేదని

ప్రకాష్ నిరుత్సాహపడ్డాడు.

అర్ధరాత్రి

ఆకాశంలో మబ్బుల మధ్య దోబూచు లాడుతున్న పున్నమి చంద్రుడు లోకాన్ని "కరుణ", "కార్పణ్యం" అనే రెండు కళ్ళతో చూస్తూ.... ఒక్కోమారు స్వచ్ఛ మైన పాల నురగలాంటి వెన్నెల భూమ్మీద వెదజల్లుతూ, ఒక్కోమారు పాలల్లో విషం కలిపినట్టుగా ఆ వెన్నెల్ని కలుషితం చేసి చీకటికి చేయూతనిస్తూ.... విచిత్ర విన్యాసం చేస్తున్నాడు.

కిటికీలోనుంచి ఎక్కడికో శూన్యం లోకి చూస్తూ కూర్చున్నాడు ప్రకాష్. ఎంత సేపటినుంచి అలా కూర్చున్నాడో అతనికే తెలియదు. శూన్యంలో దేని కోసమో అతని కళ్ళు వెదుకుతున్నాయి.

తెల్లవారింది.

ప్రకాష్ ఊటీనుంచీ వచ్చారని తెల్సిన అతని బెస్ట్ ఫ్రెండ్ వినోద్ వచ్చాడు ప్రకాష్ దగ్గరకి.

"హలో! ప్రకాష్ ఏమిటిరా అలా ఉన్నావ్? ఊటీ ఎంజాయ్‌మెంట్ నీలో ఏమీ కనిపించడంలేదు లక్ష్మీపుత్రుడవైన నీకు యింత విచారమేల?" అన్నాడు హాస్యంగా.

ప్రకాష్ ఊటీలో జరిగింది చెప్పాడు. యింత ఆస్తికి వారసుడివి నేను కోరు కునే ఆమె యింతవరకు దొరకలేదు పెళ్ళి చేసుకోవడానికి.

సునీతి .. ఆమె పేరు యెంత మధు రంగా వుందో ఆమె స్నేహం, సాంగత్యం మతి పోగొడతాయి అలాంటి భార్యతో పది రోజులు గడిపినా చాలు.

వినోద్, ప్రకాష్ మాటలు తిలకిం చాడు. ఏదో ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చాడు.

"ప్రకాష్ అలాంటి భార్యతో పది రోజులు గడిపినా చాలన్నావు కదూ.

ప్రకాష్‌ని ట్రిమ్‌గా తయారుచేసి తనతో తీసుకెళ్ళాడు వినోద్.

అది ఒక చిన్ని సైజు బంగళా.

ప్రకాష్‌ని ఒక రూమ్‌లో కూర్చోబెట్టి "జస్ట్ ఎ మినిట్" అని వెళ్ళాడు. ఆ గది

## బాల గోపాలం



'బాలే విసరవోయి బాలుడా'

ఫొటో : కె. ఎమ్. మురళీకృష్ణ

చాలా అధునాతనంగా వుంది. చుట్టూవున్న ఫర్నిచర్ విలువ చెప్పలేనిది. మృదు మధురమైన సంగీతం లయబద్ధంగా విని పిస్తోంది.

ప్రకాష్‌కి వినోద్ తనని జస్ట్ ఎ మినిట్ అని వెళ్ళడం అతనికేమీ నచ్చలేదు.

గోడలకున్న అందమైన తైలవర్ణ చిత్రాలు తిలకిస్తూ నుంచున్నాడు ఒకచోట.

డోర్ తెరచిన చప్పుడైంది. గజ్జెల చిరు నవ్వడి వినిపించింది. ప్రకాష్ ఉలికి పడ్డాడు ఆనాటి నవ్వడే అది. వెంటనే వెనుదిరిగి చూశాడు.

గులాబీ రంగు బెనారస్ చీర. అదే రంగు బ్లౌజు, తలనిండుగా గులాబీలు మత్తయిన వాసనలు, ఎర్రటి ముఖమల్‌తో కాంతులీనుతున్న హీల్స్. గులాబీయే నడచి వస్తుందా అన్నంత సుకుమారంగా.

ప్రకాష్ అలాగే చూస్తున్నాడు.

దగ్గరకొచ్చినామె తలెత్తింది.

ఆమెను చూచిన ప్రకాష్ కళ్ళు వెల్గుతో నిండాయి.

మళ్ళీ ఈ జన్మలో మిమ్మల్ని చూస్తా ననుకోలేదు. మధుగారిని అడ్రస్ అడిగాను మర్చిపోయారు యివ్వడానికి.

"మీ యిల్లు యిదని వినోద్ నాకు ముందుగా చెప్పలేదు.

"సారీ. ప్రకాష్. ఈ బంగళా నాది. మధుది కాదు.

"అంటే."

"నేను మధుగారు పెళ్ళి చేసుకున్న భార్యని కాదు."

"టెన్ డేస్ కాంట్రాక్ట్ మాట్లాడుకున్న భార్యని."

"ఒకరికి భార్యగా వున్నపుడు వేరొక రితో సంబంధం పెట్టుకోను."

"అది నా "నీతి"

"ప్రస్తుతం మీకు పదిరోజులు భార్యగా వుండాలని మీ ఫ్రెండ్ చెబితే వచ్చాను నన్ను మీరు భరించగల రనుకుంటాను?"

"ఇది నా వృత్తి."

ప్రకాష్‌ని చూసి సిగ్గు పడకుండా, బెరుకు లేకుండా చెప్పింది సునీతి.

ప్రకాష్‌కి కళ్ళు గిర్రున తిరుగుతున్న ట్టనిపించింది. తను నుంచున్న గది, భూమి, ఆకాశం అంతా తల్లక్రిందులై గిరగిరా తిరుగుతున్నట్టనిపించింది.

★

